నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 22: గగన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం పలు ఫీడర్లల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. త్రిశుల్ మెడల్, రవిపుడ్స్ ఫీడర్ల పరిధిలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సర్వీసింగ్ గల్లీ ఏరియా, రవిపుడ్ ఇండస్ట్రీయల్ ఏరియా, రామ్‌చరణ్ ఆయిల్ మిల్ తదితర ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా కోత విధిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

బీజేఆర్‌నగర్‌లో వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 22: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని బీజేఆర్ నగర్ బస్తీ లోని ఎస్ఎల్ఎన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. 3వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు 300 మందికి పైగా విద్యార్థులు 120కి పైగా వివిధ అంశాల్లో నమూనాలు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. మధు తెలిపారు. వాతావరణ కాలుష్యం, రొబోటిక్ వ్యవస్థ, వ్యవసాయం, స్మార్ట్ సిటీలు, సోలార్ సిస్టమ్, మానవ జీవవరణ వ్యవస్థ, మంచినీటి ప్రాజెక్టులు ఇలా వివిధ అంశాల్లో విద్యార్థులు నమూనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ నమూనాలు ఏర్పాటు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీదేవి, అంజుమ్, వరలక్ష్మి, పుష్ప, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 22: డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవం సంస్థాన్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్ నగర్ వెంచర్-3 కాలనీలోఆక్యు ప్రెషర్, మాగ్నటిక్ వైబ్రేషన్ ఉచిత శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. కాలనీ ఫెస్టివల్ పార్కులోని కమ్యూనిటీ హాల్లో వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ శిబిరాన్ని విద్యుత్ సౌధలో అధికారిగా పని చేస్తున్న కళ్లెం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ డీకే వైష్ణవ్, సిబ్బంది పాల్గొన్నారు.

అడుగడుగునా సమస్యలు దర్శనం

- వేసవికి ముందే తాగునీటి ఎద్దడి
- రోడ్లపై పేరుకుపోతున్న చెత్తాచెదారం
- వీధిలైట్లు వెలగక అంధకారంలో కాలనీలు
- తప్పని వీధి కుక్కల బెడద.. భయభ్రాంతుల మధ్య ప్రజలు
- బీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో నేతల దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు

మణికొండ మున్సిపాలిటీలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ, మల్యాద్రి నాయుడు తదితరులు

మణికొండ, ఫిబ్రవరి 22 : మణికొండ మున్సిపాలిటీలో అడుగడుగునా సమస్యలే దర్శనమిస్తుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో శనివారం ఆయన స్థానిక నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, బొడ్డు శ్రీధర్‌లతో కలిసి బీఎం శ్రేయాస్ అపార్టుమెంటు, మణికొండ స్టీల్స్, పైపులైన్ ప్రాంతం, రత్నదీప్ సూపర్ మార్కెట్, గ్రీన్‌లివింగ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. వీధి దీపాలు మొత్తంగా వెలుగడం లేదని, మంచినీటి సరఫరా సక్రమంగా రావడం లేదని, వీధి కుక్కల బెడదతో పిల్లలు, పెద్దలు భయభ్రాంతులతో రోడ్డుపై నడిచేందుకే వణుకుతున్నారన్నారు.

పైపులైన్ రోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే దారి మలుపులో చెత్తా చెదారం వేయడం వలన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయని ప్రజలు వాపోయారు. అదేవిధంగా రోడ్డుపై చేపల అమ్మకాల వలన దుర్గంధంతో పాటు చిన్న, పెద్ద వాహనాలు ఆగి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కొన్నిసార్లు వాహనాలు అతివేగంగా రోడ్లపై వెళ్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తక్షణమే సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని బీఆర్ఎస్ నాయకులను కోరారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ మాట్లాడుతూ కొన్నిరోజులుగా మణికొండ మున్సిపాలిటీలో అడుగడుగునా సమస్యలే దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. వేసవికాలం ప్రారంభ దశలోనే తాగునీటి సమస్యలు మొదలయ్యాయని, ఇక పరిశుభ్రత విషయంలో అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అవస్థలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్కడ చూసినా ప్రజల సమస్యలను పరిష్కరించాలంటూ వేడుకుంటున్నారని అయినా మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటం సరికాదని మండిపడ్డారు. తక్షణమే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సిన పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేంద్రప్రసాద్, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, సుమనళిని, శ్రీనివాస్ చారి, బీఎం శ్రేయస్ హోమ్స్ అధ్యక్షుడు వంశీ, స్థానికులు నాగేశ్వర్‌రావు, సురేష్, స్వామి, మహేష్, వెంకటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణికొండ తైబజారులో...లొసుగులు

- లక్షల్లో మున్సిపాలిటీ ఆదాయానికి గండి -విజిలెన్స్ విచారణ చేపట్టాలి
- కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ పద్మారావు

మణికొండ, ఫిబ్రవరి 22 : మణికొండ మున్సిపాలిటీ తైబజారు కాంట్రాక్ట్ టెండర్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఫలితంగా లక్షల్లో ఆదాయం మున్సిపాలిటీకి గండి పడుతుందని మాజీ కౌన్సిలర్ పద్మారావు ఆరోపించారు. శనివారం ఓ ప్రకటన ద్వారా ఆయన తై బజారు టెండర్ ప్రక్రియపై తీవ్రస్థాయిలో స్పందించారు. కనీసం కౌన్సిల్ చట్టాన్ని సైతం గౌరవించకుండా అధికారులు ఇష్టానుసారంగా టెండర్ ప్రక్రియను కొనసాగించడంతో ప్రజాధనం వృథాగా ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.

- కౌన్సిల్ తీర్మానం, టెండర్ ప్రక్రియ దస్తావేజుపై అగ్రిమెంట్ రోజు నుంచి పనులు అమలు చేయడం వరకు అన్నింట్లోనూ లొసుగులున్నాయన్నారు.
- గతేడాది జూన్ 18 తైబజారు టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఆ తరువాతే తై బజారు గురించి అదే నెల 20న సమావేశంలో తీర్మానం చేశారన్నారు. దీనిని బట్టి టెండర్ ఎవరికి ఇవ్వాలని ముందుగానే నిర్ణయించినట్లు తెలిసిందన్నారు.
- మున్సిపాలిటీ ప్రభుత్వ సంస్థ అని తెలిసి కూడా పెద్ద మొత్తంలో నగదు స్వీకరించడం, డీడీలు ఇచ్చినట్లు రూ.23.5లక్షలు నగదు రూపంలో ఇచ్చినట్టు రాసుకోవడం జరిగిందన్నారు.
- ప్రతి వీధికి వారానికి ఓ రోజు జరిగే సంతలో కూరగాయలు అమ్ముకునే రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్న విషయం అధికారులకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటంపై అనుమానాలున్నాయన్నారు.
- అగ్రిమెంట్లో రుసుం ఎవరెవరి దగ్గర వసూలు చేయాలి అనే వివరణ లేకపోవడంపై అనుమానాలకు తావిస్తుందన్నారు. రికార్డుల్లో లేకపోవడం ఈ పరిస్థితులలో తైబజారు కాంట్రాక్ట్ వ్యవహారంతో పాటు ఇతర కాంట్రాక్టులపై మొత్తం విజిలెన్స్ విచారణ జరపాలని మాజీ కౌన్సిలర్ పద్మారావు డిమాండ్ చేశారు.

ఆస్తిపన్ను వసూళ్లలో వేగం పెంచాలి

అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ, ఫిబ్రవరి 22: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన సిబ్బందితో కమిషనర్ శరత్ చంద్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వడైజ్‌మెంట్, పన్నుల వసూలు, స్వచ్ఛ సర్వేక్షణ తదితర అంశాలపై సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను వసూలలో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు.

వ్యక్తుల స్థితిగతులపై వర్గీకరణ ఉండాలి

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న వేమన

ఖైరతాబాద్, ఫిబ్రవరి 22 : దళితుల్లో రిజర్వేషన్ల సమ పంపిణీ ఉపకులాల ఆదారంగా కాకుండా వెనుకబడిన వ్యక్తుల స్థితిగతుల ఆధారంగా వర్గీకరణ జరుగాలని సామాజిక న్యాయ సాధన వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ ఎస్ఆర్ వేమన అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు అమలయ్యే క్రమంగా ఎత్తు పల్లాలు సహజంగానే ఏర్పడుతాయని, ప్రజాస్వామిక ఆచరణలో భాగంగా రిజర్వేషన్లలో ఏర్పడిన అంతరాలను సరిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. వేదిక ద్వారా అంతరాలు లేని పంపిణీ జరిగేందుకు నమూనాను రూపొందించామని, ఇందులో విద్య, ఉద్యోగ, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కేటాయింపులు జరిగితే సమ న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సామాజిక న్యాయ సాధన వేదిక ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వర్లు, పూల అంబేద్కర్ పెరియర్, బడుగు భాస్కర్ జోగేష్, భూపతి రావు, రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని భోళానగర్ లో రూ.25లక్షల వ్యయంతో వేసిన సీసీ రోడ్డును మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 18 డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఈఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. - బంజారాహిల్స్, ఫిబ్రవరి 22:

ప్రతి శనివారం ఆస్తిపన్ను పరిష్కార వేదిక

ఖైరతాబాద్, ఫిబ్రవరి 22 : ఆస్తిపన్నుల చెల్లింపులో ఉన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించేందుకు గాను జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో సర్కిల్ 17 డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆస్తి పన్ను పరిష్కార వేదికను నిర్వహించారు. సుమారు ఐదు మంది చెల్లింపులో ఉన్న సమస్యను పరిష్కరించుకున్నారు. అలాగే సర్కిల్ 18 పరిధిలో సుమారు ఆరుగురు బకాయిదారులు చెల్లింపులో వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ ప్రశాంతిని సంప్రదించారు. ప్రతి శనివారం ఆస్తి పన్ను పరిష్కార వేదిక జరుగుతుందని అధికారులు తెలిపారు. మార్చి 31 లోపు బకాయి దారులు తమ పన్నులు చెల్లించాలని కోరారు.

పశువైద్య విద్య వైపు యువత చూపు

వెటర్నరీ వర్సిటీ వీసీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జ్ఞాన ప్రకాశ్

వెటర్నరీ వీసీ జ్ఞానప్రకాశ్‌కు అభినందనలు తెలుపుతున్న అధ్యాపకులు

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 22: పీవీ నర్సింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా జ్ఞాన ప్రకాశ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. జ్ఞాన ప్రకాశ్ వరంగల్‌జిల్లా హసన్ పర్తి వాస్తవ్యులు. పశుజన్యుశాస్త్రం, బ్రీడింగ్ విభాగంలో పట్టా పొందారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పీవీ నర్సింహారావు ప్రధాన కార్యాలయంలో పరిశోధనా సంచాలకులుగా, రిజిస్ట్రార్, వర్సిటీ అధికారిగా, మహబూబ్‌నగర్ , తిరుపతి వెటర్నరీ వర్సిటీల సహాయకులుగా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సేవలందించారు. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం ద్వారా 6 నెలలు యువతకు పశువుల పట్ల ప్రాథమిక దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల శిక్షణ ఇచ్చేందుకు కృషిచేయనున్నామన్నారు. యువత పశు వైద్య విద్యవైపు మొగ్గు చూపుతున్నారని , అందుకు అనుగుణంగా కళాశాలలు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

భర్త వేధింపులు తట్టుకోలేక.. భర్త ఇంటి ఎదుట ఆందోళన

లక్ష్మీగూడలోని భర్త శివ ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళన చేస్తున్న లహరి, కుటుంబ సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 22: కట్టుకున్న భార్యను అపురూపంగా చూసుకోవాల్సిన భర్త అతడి వేధింపులు అధికం కావడంతో ఓ ఇల్లాలు భర్త ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టింది. ఈ ఘటన శనివారం ఉదయం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం జియాగూడకు చెందిన శివకు లహరీతో నాలుగేండ్ల క్రితం వివాహం జరిగింది. వివాహం అనంతరం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కొంతకాలానికి శివ తరచూ తాగి వచ్చి భార్యను వేధించడం ప్రారంభించాడు. దీనిని తట్టుకోలేక లహరి ఆరు నెలల క్రితం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో భర్త వేధిస్తున్నాడు అంటూ ఫిర్యాదు చేసింది. కేసు పెట్టడంతో భర్త కుటుంబం భార్యను ఇంటి నుంచి తరిమి వేశారు. అప్పటి నుంచి పుట్టింట్లో ఉన్న లహరిని భర్త ఇంటికి తీసుకోకపోవడంతో పలుమార్లు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయినా వారి పద్ధతి మార్చుకోకపోవడంతో శనివారం ఉదయం లక్ష్మీగూడలోని శివ ఇంటి ముందు లహరి కుటుంబ సభ్యులు బైఠాయించి ఆందోళన చేపట్టారు.

బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

చికిత్స పొందుతూ.. వ్యక్తి మృతి

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 22: ఒంటరి తనాన్ని భరించలేక.. తాగుడుకు బానిసై ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు.. కాలిన తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బోరబండ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు.. సైట్-3 ప్రాంతానికి చెందిన హనుమంతు(45) స్థానికంగా ఒంటరిగా ఉంటున్నాడు. తాగుడుకు బానిసైన హనుమంతు శుక్రవారం రాత్రి సమీపంలోని పెద్దమ్మనగర్ వద్ద ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. కాలిన గాయాలతో ఉన్న హనుమంతునూ పోలీసులు గాంధీ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 22: మతిస్థిమితంలేని ఓ వృద్ధుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పొయిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై చంద్రకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ రిజ్వాన్ కాలనీకి చెందిన సయ్యద్ తాహేర్(64). కొంత కాలంగా మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. ఇంట్లో బీడీలు తెచ్చుకుంటానని చెప్పి బయటకు వెళ్లిన సయ్యద్ తాహేర్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేసినా ఎలాంటి సమాచారం అందలేదు. కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు నిలిపివేత

అక్రమ నిర్మాణాలను అడ్డుకుని పనులు నిలిపివేయిస్తున్న రెవెన్యూ సిబ్బంది

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 19లో సీలింగ్ భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో శనివారం రెవెన్యూ సిబ్బంది పనులను నిలిపివేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ అమ్మపల్లి రెవెన్యూ పరిధిలో సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారుల ఆదేశాలతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పలు నిర్మాణాలను అడ్డుకున్నారు.సీలింగ్ భూమిలో నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

రక్షణ కల్పించాలి.. శంషాబాద్ ఏసీపీని ఆశ్రయించిన ప్రేమజంట

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : రక్షణ కల్పించాలని కోరుతూ ప్రేమజంట శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావును ఆశ్రయించింది. యువకుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన సాయిగణేష్, మహేశ్వరం మండలం డబిల్‌గూడ గ్రామానికి చెందిన ఐశ్వర్య ఇద్దరు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని ఆర్యసమాజ్‌లో వివాహం చేసుకున్నారు. యువతి కుటుంబ సభ్యుల నుంచి ప్రాణభయం ఉందని తమకు రక్షణ కల్పించాలని కోరుతూ శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావును కలిశారు. యువతి అదృశ్యం కేసు మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఉండడంతో అక్కడికి వెళ్లాలని ఆర్‌జీఐఏ పోలీసులు సూచించారు. ప్రేమ జంటను మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు తరలించడం కోసం ప్రయత్నిస్తుండగా యువకుడి కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు.

దీంతో పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు ఆధ్వర్యంలో అందరిని చెదరగొట్టి యువతిని సభీహోంకు తరలించారు. ఏదైన సమస్య ఉంటే మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సమస్య పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

మహిళా సంఘాలతో.. స్వయం ఉపాధి

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న బిహార్ రూరల్ లైవ్‌వుడ్ మిషన్ సంస్థ ప్రతినిధులు

బండ్లగూడ, ఫిబ్రవరి 22: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను బిహార్ రూరల్ లైవ్ హుడ్ మిషన్ సంస్థ ప్రతినిధి ప్రాజెక్టు మేనేజర్ సంజయ్ మిశ్రా వారి బృందంతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లీశ్వరి వారికి పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా మహిళా సంఘాల విధి విధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధిలో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను వారు పరిశీలించారు. అనంతరం కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ నూతన సంఘాల ఏర్పాటు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారత స్వయం ఉపాధితో ఆర్థిక బలోపేతం వంటి విషయాలను ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, పద్మ, రేష్మి, టీఎంసీలు శ్రీలత, ఉమేష్, అశోక్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కానికి కృషి చేస్తాం

చిత్రపురికాలనీలో సమస్యలుతెలుసుకుంటున్న మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి తదితరులు

మణికొండ, ఫిబ్రవరి 22 : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పరిష్కరించేందుకు కృషిచేస్తానని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురికాలనీలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా చిత్రపురికాలనీ వాసులతో సమావేశమై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి వసతులు, విద్యుత్ సరఫరాలో అంతరాయం, రహదారుల ఇబ్బందులపై స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన హామీఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనర్లకు సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై కేసు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 22: మైనర్లకు సిగరెట్లను విక్రయిస్తున్న ఇద్దరు కిరాణా షాపు నిర్వాహకులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడ సమీపంలోని వెంకటగిరిలో ఉన్న కొన్ని కిరాణా షాపుల్లో మైనర్లకు సిగరెట్లను అమ్ముతున్నారం టూ సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. వెంకటగిరి ఎస్‌బీఐ ముందు కిరాణా షాపు నిర్వహిస్తున్న గంధం ప్రమీల మైనర్లకు సిగరెట్లు విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. షాపులో నుంచి రూ.6వేల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. అదే ప్రాంతంలో కిరాణాషాపు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్‌రావు అనే వ్యక్తి కూడా మైనర్లకు సిగరెట్లు విక్రయిస్తుండగా పట్టుకున్న పోలీసులు అతడిపై కూడా కేసు నమోదు చేశారు. అతడి వద్ద నుంచి రూ.3వేల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGAREDDY DISTRICT AT : L.B. NAGAR
O.S. NO. 346 OF 2024

Between:
Edara Vamsi Krishna Chowdary ...Plaintiff
AND
EVK Projects Private Limited & Ors. ...Defendants

To
1. EVK Projects Private Limited, Regd. Office at #490/A, Niramalam, 2nd floor Road No. 10, Jubilee Hills, Hyderabad-500 033.
2. Guntapally Srinivas Rao, S/o. Poorna Chandra Rao, Aged about 47 years, Occ: Business, Flat No. 302, Hill Ridge Apatments, Road No. 69, Jubilee Hills, Hyderabad-500 033.

The Plaintiff filed the above suit O.S.No. 346 of 2024 in the Court of the Hon'ble III Additional District and Sessions Judge, Ranga Reddy District at L.B. Nagar, and the Hon'ble Court ordered notice by publication. You, all are the Defendant Nos. 1 and 2 respectively in the above-mentioned case is required to take notice that the above matter stands posted on 11-03-2025 before the Hon'ble III Additional District and Sessions Judge, Ranga Reddy District, at L.B. Nagar, you all are required to appear either in person or through advocate on the above-mentioned date at 10.30 AM; else the Hon'ble court will proceed with ex-parte in your absence.

//BY THE ORDER OF THE COURT//
M/s. Avadhani & Associates,
K. VIJAYA BHASKER REDDY, V. SOUBHAGYA VALLI
SANJAY KAMLE, Advocates

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా మా క్లయింట్ M/s కమిడి యశోద భర్త కె.నర్సింహా రెడ్డి, వయస్సు 70 సంవత్సరాలు, నివాసం: ప్లాట్ నెం.84, రోడ్ నెం.7, పుమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్ వారు పట్టినాగులపల్లి గ్రామం, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్ద గల సర్వే నెం.35/A/AAలో ఎక.3-15 గుంటలు విస్తీర్ణం మరియు సర్వే నెం.36/AAలో ఎక.3-15 గుంటలు విస్తీర్ణం మరియు మొత్తం ఎక.6-30 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమి (సరిహద్దులు: తూర్పు: సర్వే నెం.33 & 34, పడమర: రోడ్, ఉత్తరం: సర్వే నెం.35&36లో మిగిలిన భూమి, ద